ఓం శ్రీ గురు చరణ కమలేభ్యో నమః

# శాస్త్రోక్త మహాలక్ష్మీ పూజ

## శ్రీ నిఖిల్ చేతన కేంద్ర

హైదరాబాద్ (తెలంగాణ)

## శాస్త్రోక్త మహాలక్ష్మీ పూజ

లక్ష్మీపూజ చేయు రోజు స్నానాది నిత్య కర్మలు పూర్తి చేసుకుని, తూర్పు లేదా ఉత్తర దిశ వైపు ముఖము చేసి కూర్చుని, పంచపాత్రలోని నీళ్ళు ఆచమని ద్వారా కుడిచేతిలో పోసుకుని క్రింది మంత్రము చదువుతూ ఆ నీళ్ళు తమపైన చల్లుకోవాలి.

**ఓం అపవిత్ర పవిత్రో వా సర్వావస్థాం గతో పి వా।**

**యః స్మరేత్ పుండరీకాక్షం స బాహ్యాభ్యంతరః శుచిః॥**

మళ్లీ నీళ్ళు తీసుకుని మూడు మార్లు ఆచమనము చేయాలి.

1. ఓం ఆత్మ తత్వం శోధయామి స్వాహా॥ 2. ఓం విద్యా తత్వం శోధయామి స్వాహా, 3. ఓం శివ తత్వం శోధయామి స్వాహా॥

**సంకల్పము :-** కుడిచేతిలో నీళ్ళు, అక్షింతలు, పుష్పాలు తీసుకుని పూజ యొక్క సంకల్పము చదవాలి.

ఓం తత్సత్ అద్యైతస్య బ్రహ్మణోహ్ని ద్వితీయ-ప్రహరార్ద్దే శ్వేత వరాహ కల్పే-జంబూ-ద్వీపే భరత ఖండే- అముక-ప్రదేశే, అముక పుణ్యక్షేత్రే, కలియుగే, కలి ప్రథమ చరణే, అముక-సంవత్సరే, కార్తీక మాసే- కృష్ణ పక్షే, అమావాస్య తిథౌ-అముక వాసరే- అముక గోత్రోత్పన్నో - అముక నామ-శర్మాణాం-సపత్నీకస్య - సపుత్రస్య సబాంధవస్య సర్వత్ర యశో-విజయాది-లాభార్థం సర్వారిష్ట-నివృత్తి పూర్వక సకల మనోకామనా సిద్ధ్యర్థం అప్రాప్య లక్ష్మీ-ప్రాప్త్యర్థ, ప్రాప్త-లక్ష్మీ చిరకాల సంరక్షణార్థం ప్రచలిత-వ్యాపార ప్రతిష్ఠానే బహు-ధన-లాభార్థం శ్రీ మహాలక్ష్మీ-ప్రసన్నార్థం (కొత్త ఖాతా పూజ ఐతే అముక-నామకస్య మమ వ్యాపార-ప్రతిష్ఠానభ్య నూతన-వాసనా-పూజ కర్మణః సాంగతా-సిద్ధ్యర్థం అని కలిపి చదవాలి.) స్వస్థి-వాచన-కలశ స్థాపన పూర్వకం యథా-సంపాదిత-సామగ్రయా గణపతి-సూర్యాది-నవగ్రహ-షోడష-మాతృకాది పూజన సహితం దీపావల్యాం శ్రీ గణేష లక్ష్మీం-ప్రతిమా పూజనమ్ కరిష్యే అని నీళ్ళు రాగి పాత్రలో విడిచి పెట్టాలి.



**శాంతి పాఠం (స్వస్తి వచనము) :-**

ఓం ఆ నో భద్రాః క్రతవో యంతు విశ్వతో దబ్ధా సో అపరీతాస్ ఉద్భిదః।
దేవా నో యథా సదామిద్వృధే అసన్నప్రాయువో రక్షితారో దివే దివే॥ 1॥
ఓం దేవానాం భద్రా సుమతి ఋజూయతాం దేవానా యం రాతిరభి నో నివర్తతాం।
దేవానా గుం సఖ్యముపసేదిమా బయం దేవా న ఆయః ప్రతిరంతు జోవసే॥ 2॥
ఓం తాన్ పూర్వయా నివిదా హూమ్‌హే వయం భగం మిత్రమదీ తిందక్షమస్త్రిధమ్।
అర్యమణం వరుణ గుం సోమమశ్వినా సరస్వతీ నః సుభగామయస్కరత్॥ 3॥
ఓం తన్నో వాతో మయో భువాతు భేషజం తన్మాతా పృథ్వీ తత్పితా ద్యౌః।
తద్ గ్రావాణః సోమ-సుతో మయో భువస్తదశ్వినా శృణుత్వంధిష్ణ్యాయువమ్॥ 4॥
ఓం తమీశానాం జగతః తస్యుషస్పతిం ధియంజన్వమవసే హూమహేవయమ్।
పూషా నో యథా వేదసామసద్ వృధే రక్షితా పాయురదబ్దః స్వస్తయే॥ 5॥
ఓం స్వస్తి న ఇంద్రో వృద్ధశ్రవాః స్వస్తి నః పూషా విశ్వ-వేదాః।
స్వస్తి నస్తాక్ష్యోరిష్ఠ నేమిః స్వస్తి నో బృహస్పతిర్దధాతు॥ 6॥
ఓం పృషదశ్వా మరుతః పృశ్నిమాతరః శుభం యావానో విదథేషు జగ్మయః।
అగ్ని జిహ్వా మనవః సూర-చక్షసో విశ్వే నో దేవవసా గమన్నిహ॥ 7॥
ఓం భద్రం కర్ణేభిః శృణయామ దేవా భద్రం పశ్యేమాక్ష భిర్యజత్రాః।
స్థిరైరంగైస్తుష్టువ గుం సస్తనూభిర్యశేమహి దేవ-హితం యదాయుః॥ 8॥
ఓం శతమిన్ను శరదోంతి దేవా యత్రా నశ్చక్రాజరసం తనూనాం।
పుత్రాసో యత్ర పితరో భవంతి మానో మధ్యా రోరిషతాయుర్గంతో॥ 9॥
ఓం అదితిర్ద్యౌరదితిరంతరిక్ష మదితిః। మాతా స పితా స పుత్రః
విశ్వేదేవా అదితిః పంచజనాః అదితిర్జాతమదితిర్జనిత్వమ్॥ 10॥
ఓం ద్యౌః శాంతిరంతరిక్ష గుం శాంతిః పృథ్వీ శాంతిరాపః శాంతిరోషధయః శాంతిః
వనస్పతయః శాంతిర్విశ్వేదేవాః శాంతిర్బ్రహ్మ శాంతిః సర్వ గుం శాంతిః। వనస్పతయః
శాంతిం సా మా శాంతిరేధి॥ 11॥

**మంగళ పాఠం :-** కుడి చేతిలో పుష్పాలు మరియు అక్షింతలు తీసుకుని మనకు మంచి జరగాలని కోరుకుని చేయాలి.

సుముఖశ్చైక దంతశ్చ కపిలో గజకర్ణకః
లంబోదరశ్చ వికటో విఘ్ననాశో వినాయకః॥ 1॥
ధూమ్రకేతుర్గణాధ్యక్షో ఫాలచంద్రో గజాననః
ద్వాదశైతాని నామాని యఃపఠేచ్ఛృణుయాదపి॥ 2॥
విద్యారంభే వివాహే చ విదేశ-గమనే తథా।
సంగ్రామే సంకటే చైవ విఘ్నస్తస్యన జాయతే॥ 3॥
శుక్లాంబరధరం దేవం శశి-వర్ణం చతుర్భుజమ్।
ప్రసన్న వదనం ధ్యాయేత్ సర్వ-విఘ్నోప శాంతయే॥ 4॥
సర్వ మంగళ మాంగళ్యే శివే సర్వార్థ సాధికే।
శరణ్యే-త్ర్యంబకే గౌరీ నారాయణి! నమోస్తుతే॥ 5॥
సర్వదా సర్వ-కార్యేషు నాస్తి తేషామ్ మంగళమ్।
యేషాం హృదిస్థో భగవాన్ మంగళాయతనో హరిః॥ 6॥
తదేవ లగ్నం సుదినం త దేవ! తారా బలం చంద్ర బలం తదేవ।
విద్యాబలం దైవబలం తదేవ, లక్ష్మీపతేరంఘ్రి-యుగం స్మరామి॥ 7॥
లాభస్తేషాం జయస్తేషాం కుతస్తేషాం పరాజయః।
యేషామిందీవర శ్యామో హృదయస్థో జనార్ధనః॥ 8॥
వినాయకం గురూం భానుం బ్రహ్మ-విష్ణు-మహేశ్వరాన్।
సరస్వతీ ప్రణమ్యాదౌ సర్వకార్యాయ సిద్ధయే॥ 9॥
అభీప్సితార్థ-సిద్ధ్యర్థం పూజితోయః సురాసురైః।
సర్వ విఘ్నచ్ఛిదే తస్మై గణాధిపతయే నమః॥ 10॥
సర్వేష్వారంబ-కార్యేషు త్రయస్త్రి భువనేశ్వరా।
దేవాః దిశంతు నః సిద్ధిం బ్రహ్మేశాన్ జనార్ధనాః॥ 11॥



**కలశ స్థాపన :-** కలశము స్థాపించవలసిన చోట భూమిని స్పర్శిస్తూ క్రింది మంత్రం చదవాలి.

ఓం భూరసి భూమిరస్యదితిరసి విశ్వధాయా విశ్వస్య భువనస్య ధర్త్రీ।
పృథివీ యచ్ఛ పృథివీం దృం గుం హ పృథివీం మా హి గుం సీః॥

కలశము పెట్టవలసిన చోట మట్టి మరియు యవ్వలు పెట్టి క్రింది మంత్రం చదవాలి.

ఓం ధాన్యమసి ధినుహి దేవాన్ ప్రాణాయత్వోదానాయ త్వా వ్యానాయ త్వా
దీర్ఘామను ప్రసితిమాయుషే ధ్యాం దేవో వః సవితా హిరణ్య-పాణిః।
ప్రతి గృణ్భాత్వచ్ఛిద్రేణ పాణినా చక్షుసే త్వా మహీనాం పయోసి॥

**ఇప్పుడు కలశాన్ని స్థాపిస్తూ క్రింది మంత్రము చదవాలి :-**

ఓం ఆ జిఘ్ర కలశం మహ్యా త్వా విశంత్విందవః। పునరూర్జా నివర్తస్వ సా నః
సహస్రం ధుక్ష్వోరు-ధారా పయస్వతీ పునర్మా విశతాద్ రయిః॥

**కలశములో నీళ్ళు పోస్తూ క్రింది మంత్రం చదవాలి :-**

ఓం వరుణస్యోత్తంభనమసి వరుణస్య స్కంభ సర్జనీభ్యో వరుణస్య
ఋత్ సదన్యసి వరుణస్య ఋత్ సదనమసి వరుణస్య ఋత్ సదనమాసీద్॥

**కలశము యొక్క పై భాగంలో ఎరుపు వస్త్రము లేదా దారము (మౌళి) కడుతూ క్రింది మంత్రము చదవాలి :-**

ఓం వసోః పవిత్రమసి శత-ధారం వసోః।
పవిత్రమసి సహస్ర-ధారమ్।
దేవస్త్వా సవితా పునాతు వసోః పవిత్రేణ।
శత-ధారేణ సుప్వా కామ-ధుక్షః ॥

**కలశములో పోక వక్కలు వేస్తూ క్రింది మంత్రము చదవాలి:-**

ఓం యాః ఫలనీర్యా అఫలా అపుష్పాయాశ్చ పుష్పాణీః।
బృహస్పతి-ప్రసూతాస్తానో ముంచత్వ గుం హసః॥

**ఒక రూపాయి నాణెము వేస్తూ క్రింది మంత్రము చదవాలి :-**

ఓం హిరణ్య గర్భాః సమ-వర్తతాగ్రే భూతస్యజాతః పతిరేక ఆసీత్।

స దాధార పృథివీం ద్యాముతేమాం కస్మై దేవాయ హవిషా విధేమ్॥

**గంధము మొదలగునవి వేస్తూ క్రింది మంత్రము చదవాలి :-**

ఓం గంధద్వారాం దురాధర్షాం నిత్య పుష్టాం కరీషిణీం।

ఈశ్వరీం సర్వభూతానాం తామిహోపహ్వయమ్ శ్రియమ్॥

**సవౌషధి వేస్తూ క్రింది మంత్రము చదవాలి :-**

ఓం యా ఓషధిః పూర్వా జాతా దేవేభ్యస్త్రియుగం పురా।

మనైను బభ్రూణా మహ గుం శతం ధామాని సప్త చ॥

**సప్తమాత్రికా వేస్తూ క్రింది మంత్రము చదవాలి :-**

ఓం స్యోనా పృథివి। నో భవాన్నృక్షరా నివేశినీ।

యచ్ఛా నః శర్మ స-ప్రథాః॥

**దూర్వా వేస్తూ క్రింది మంత్రము చదవాలి :-**

ఓం కాండాత్ కాండాత్ ప్రరోహంతీ పరుషః పరుషస్పరి।

ఏవానో దూర్వే। ప్రతను సహస్రేణ శతేన చ॥

**మామిడి లేదా రావి లేదా తమలపాకులు వేస్తూ క్రింది మంత్రము చదవాలి :-**

ఓం అశ్వర్థే వో నిషదనం పర్ణే వో వసతిష్కృత।

గోభాజ్ ఇత్కిలాసథ యత్స నవథ పూరుషమ్॥

**దర్భ వేస్తూ క్రింది మంత్రము చదవాలి :-**

ఓం పవిత్రేస్థో వైష్ణవ్యౌ సవితుర్వః ప్రసవ।

ఉత్పునామ్యచ్ఛిద్రేణ పవిత్రేణ సూర్యస్య రశ్మిభిః॥

తస్య తే పవిత్ర-పతే పవిత్ర-పూతస్య।

యత్ కామః పునేతచ్ఛకేయమ్॥



**బియ్యముతో నింపిన పాత్ర కలశముపై స్థాపిస్తూ క్రింది మంత్రము చదవాలి:-**

ఓం పూర్ణాదర్వి పరాపత సుపూర్ణా పునరాపత।

వస్నేవ విక్రీణా వహా ఇష మూర్జ గుం శతక్రతో॥

**క్రింది మంత్రము చదువుతూ అక్షింతలు విడుస్తూ, వరుణ-స్థాపన చేయాలి:-**

ఓం మనో జూతిర్జుషతామాజ్యస్య బృహస్పతిర్యజ్ఞమిమం।

విశ్వే-దేవా స ఇహమాదయంతామ్ ఓం ప్రతిష్ఠ॥

**క్రింది మంత్రములతో ఆహ్వానము చేయాలి:-**

ఓం భూర్భువః స్వః వరుణ! ఇహాగచ్ఛ ఇహ తిష్ఠ మమ పూజాం గృహాణ॥

తర్వాత క్రింది మంత్రాలతో శ్రీ వరుణ దేవత యొక్క పాద్యాది ఉపచారాలతో క్రమములో పూజ చేయాలి.

ఓం వరుణాయ నమః పాదయోః పాద్యం సమర్పయామి।

ఓం వరుణాయ నమః శిరసిః హస్తయో అర్ఘ్యం సమర్పయామి।

ఓం వరుణాయ నమః గంధాక్షతం సమర్పయామి।

ఓం వరుణాయ నమః పుష్పం సమర్పయామి।

ఓం వరుణాయ నమః ధూపం సమర్పయామి।

ఓం వరుణాయ నమః దీపం దర్శయామి।

ఓం వరుణాయ నమః నైవేద్యం సమర్పయామి।

ఓం వరుణాయ నమః ఆచమనీయం సమర్పయామి।

ఓం వరుణాయ నమః తాంబూలం సమర్పయామి।

ఓం వరుణాయ నమః దక్షిణాం సమర్పయామి।

**తర్వాత క్రింది మంత్రాలతో ప్రార్థన చేయాలి.**

ఓం సరితః సాగరాః శైల స్తీర్థాని జలదా నదాః।

ఆయంతు మమ భక్తస్య దురిత-క్షయ-కారకాః॥ 1॥

కలశస్య ముఖే విష్ణు కంఠే రుద్ర సమాశ్రితః।

మూలే తస్య స్థితో బ్రహ్మా మధ్యే మాతృ గణాస్మృతా॥ 2॥

కుక్షౌతు సాగరాస్సర్వే సప్తద్వీపా వసుంధరాః।
ఋగ్వేదోదః యజుర్వేదః స్సామవేదో హ్యాథర్వణః॥ 3॥
అంగైశ్చ సహితాః స్సర్వే కలశం తు సమా(శ్రితాః।
దేవ దానవ సంవాదే మధ్యమానే మహోదధౌ॥ 4॥
ఉత్పన్నోసి తదాకుంభ వధృతో విష్ణునా స్వయం।
త్వతః సర్వాణి తీర్థాణి దేవాః సర్వేత్వయి స్థితాః॥ 5॥
త్వయి తిష్ఠంతి భూతాని త్వయి ప్రాణాః ప్రతిష్ఠితాః।
శివః స్వయం త్వమేవాసి విష్ణుస్త్వం చ ప్రజాపతిః॥ 6॥
ఆదిత్యా వసవో రుద్రా విశ్వేదేవాః స పైతృకాః।
త్వయి తిష్ఠంతి సర్వేపి యతః కామ ఫలప్రదాః॥ 7॥
త్వత్ ప్రసాదాదిమం కర్మ కర్తుమీహే జలోద్భవ।
సాన్నిద్యం కురు మే దేవ! ప్రసన్నో భవ సర్వదా॥ 8॥

## భగవాన్ గణపతి పూజ

ఒక తెల్లని, స్వచ్ఛమైన పోకకు మౌళి కట్టి కలశము ముందర ఏదేని పాత్రలో స్థాపించాలి. దానిపై గంధాక్షత పుష్పాలు సమర్పిస్తూ క్రింది మంత్రాలు చదవాలి.

ఓం గణానాం త్వా గణపతి హవామహే ప్రియాణాం త్వా ప్రియపతి గుం హవామహే। నిధీనాం త్వా నిధి-పతి గుం హవామహే వసో మమ। ఆహమజాని గర్భధమా త్వమజాసి గర్భధమ్।



## భగవాన్ గణేష్ కొత్తమూర్తి యొక్క పూజ

**ధ్యానం:-** మొదటి నుండి పెట్టుకొన్ని కొత్త గణేష్ మూర్తిని ముందుగా పూజ చేయాలి.

ఉద్యద్-దినేశ్వర-రుచిం నిజ-హస్త-పద్మైః
పాశాంకుశభయ వరాన్ దధతం గజాస్యమ్।
రక్తాంబరాం సకల-దు:ఖహరం గణేశమ్॥

**ఆవాహనం :-** క్రింది మంత్రము చదువుతూ శ్రీ గణేష్‌జీని ఆవాహనం చేయాలి.

ఆగచ్ఛ దేవ-దేవేశ। తేజోరాశే గణపతే।
క్రియమాణాం మయా పూజాం గృహాణ్ సుర-సత్తమ।
శ్రీమద్ గణపతి దేవం ఆవాహయామి॥

**పుష్పాంజలి :-** 5 పుష్పాలు చేతిలో తీసుకుని గణేశుని ముందు వేయాలి.

నానా-రత్న సమాయుక్తం కర్త-స్వర-విభూషితమ్।
ఆసనం దేవ దేవేశ। ప్రీత్యర్థం ప్రతి గృహ్యతామ్॥

తర్వాత గణేష భగవానుని ఆహ్వానించి పాద్యము క్రింది మంత్రము చదువుతూ సమర్పించాలి.

**పాద్యం :-**

పాద్యం గృహాణ్ దేవేశ, సర్వ-క్షేమ-సమర్థ భోః।
భక్త్యా సమర్పితందేవ, గణపతే నమోస్తుతే ॥

**అర్ఘ్యం :-**

నమస్తే దేవ దేవేశ। నమస్తే ధరణీ-ధర।
నమస్తే జగదాధార, గణేశ। అర్ఘ్యం గృహాణ్॥
గంధపుష్పాక్షతైర్యుక్తం ఫలద్రవ్య-సమన్వితమ్।
గృహాణ్ తోయమర్ఘ్యర్థం పరమేశ్వర వత్సల॥
శ్రీ గణేశ దేవాయ అర్ఘ్యం స్వాహా॥

**గంధ సమర్పణ :-**

శ్రీ ఖండ-ఛందనం దివ్యం గంధాద్యం సుమనోహరమ్।
విలేపనం గణపతే। చందనం ప్రతి గృహ్యతామ్॥
శ్రీ గణేశ దేవాయ చందనం సమర్పయామి।

**పుష్ప సమర్పణ :-**

యథా-ప్రాప్త-ఋతు-పుష్పైః బిల్వ-తులసి-దలైశ్చ।
పూజయామి గణపతే। ప్రసీద మే సురేశ్వర॥
శ్రీ గణేశ దేవాయ పుష్పం సమర్పయామి।

**ధూప సమర్పణ :-**

వనస్పతి-రసోద్భూతో గంధాఢ్యః సుమనోహరః
ఆఘ్రేయః సర్వ దేవానాం ధూపోయం ప్రతి గృహ్యతామ్॥
శ్రీ గణేశ దేవాయ ధూపం సమర్పయామి।

**దీపం సమర్పణ :-**

సాజ్యం వర్తి-సంయుక్తం చ వహ్నినా యోజితం మయా।
దీపం గృహాణ్ దేవేశ। త్రైలోక్యం-తిమిరాపహమ్।
భక్త్యా దీపం ప్రయచ్ఛామి దేవాయ పరమాత్మనే।
త్రాహి మాం నిరయాద్ ఘోరాద్దీపోయం ప్రతి గృహ్యతామ్॥

**నేవేద్య సమర్పణ :-**

శర్కరా-ఖండ-ఖాద్యాని దధి-క్షీర-ఘృతాని చ।
ఆహారో భక్ష-భోజ్యం చ నైవేద్యం ప్రతి గృహ్యతామ్॥
యథాంశతః శ్రీ గణేశ దేవాయ నైవేద్యం సమర్పయామి.

ఓం ప్రాణాయ స్వాహా, ఓం అపానాయ స్వాహా, ఓం వ్యానాయ స్వాహా।
ఓం ఉదానాయ స్వాహా, ఓం సమానాయ స్వాహా।



**ఆచమనం సమర్పణ :-**

తతః పానీయం సమర్పయామి ఇతి ఉత్తరాపోషణమ్,
హస్త-ప్రక్షాళనం సమర్పయామి। ముఖ ప్రక్షాళనమ్।
కరోద్వర్తనార్థె చందనం సమర్పయామి.

**తాంబూలం సమర్పణ :-**

పూగీఫలం మహాదివ్యం నాగవల్లీ దలైర్యుతమ్।
కర్పూరైలా-సమాయుక్తం తాంబూలం ప్రతి గృహ్యతామ్॥
శ్రీ గణేశ దేవాయ ముఖవాసార్థం పూగీఫలయుక్తం తాంబూలం సమర్పయామి.

**దక్షిణ :-**

హిరణ్య గర్భ-గర్భస్తం హేమ-బీజం విభావసోః।
అనంత-పుణ్య-ఫలదమతః శాంతి ప్రయచ్ఛ మే॥
శ్రీ గణేశ దేవాయ సువర్ణ పుష్ప దక్షిణాం సమర్పయామి.

**ప్రదక్షిణ :-**

యాని కాని చ పాపాని జన్మాంతర కృతాని చ।
తాని తాని వినశ్యంతి ప్రదక్షిణం పదే పదే॥
అన్యథా శరణం నాస్తి త్వమేవ శరణం ప్రభో।
తస్మాత్ కారుణ్య-భావేన క్షమస్వ పరమేశ్వర ॥
శ్రీ గణేశ దేవాయ ప్రదక్షిణం సమర్పయామి.

**వందనా సహిత పుష్పాంజలి :-**

కర-చరణ కృతం వా కాయజం కర్మజం వా,
శ్రవణ-నయనజం వా మానసం వాపరాధమ్।
విదితవిదితం వా సర్వమేతత్ క్షమస్వ,
జయ జయ కరుణాబ్దే, శ్రీ గణపతే త్రాహి।
శ్రీ గణేష దేవాయ మంత్ర పుష్పం సమర్పయామి.

**సాష్టాంగ ప్రణామము :-** క్రింది మంత్రము చదువుతూ ప్రణామము చేయాలి.

నమః సర్వ హితార్థాయ జగదాధార-హేతవే।
సాష్టాంగోయం సుప్రణామః ప్రయత్నేన మయాకృతః।
నమోస్త్వనంతాయ సహస్ర-మూర్తయే సహస్ర-పాదాక్షి శిరోర్బాహవే॥

**క్షమా ప్రార్థన :-**

ఆవాహనం నా జానామి న జానామి విసర్జనమ్।
పూజాకర్మ న జానామి క్షమస్వ పరమేశ్వరః॥
మంత్రహీనం క్రియాహీనం భక్తి-హీనం సురేశ్వరః।
మయా యత్ పూజితం దేవ పరిపూర్ణం తదస్తు మే॥
అపరాధ సహస్రాణి క్రియాంతేహర్నిశం మయా।
దాసోహమితి మాం మత్వా క్షమస్వ పరమేశ్వర॥
విధేహి దేవ కళ్యాణం విధేహి విపులాం శ్రియమ్।
రూపం దేహి, జయం దేహి, యశో దేహి, ద్విషో జహి॥
యస్యస్మృత్యా చ నామోక్త్యా తపో-యజ్ఞ-క్రియాదిషు।
న్యూనం సంపూర్ణతాం యాతి సద్యో వందే తముచ్చుతమ్॥

అనేన యథా-మిలితోపచార-ద్రవ్యైఃకృతం పూజనేన శ్రీ గణేశ దేవః ప్రీయతామ్ ॥

తర్వాత చేతులు జోడించి క్రింది విధంగా ప్రార్థించాలి.

ఓం రక్ష రక్ష గణాధ్యక్ష- రక్ష త్రైలోక్య రక్షక- భక్తానామభయం కర్తా।త్రాతా భవ భవార్ణవాత్।

అనేన పూజనేన శ్రీ గణేషః బుద్ధి సిద్ధి-సహితః ప్రీయతామ్ నమో నమః॥



## నవగ్రహ పూజ

ఒక పాత్రలో పోకలు పెట్టి కలశము ముందు పెట్టి గంధాక్షత పుష్పాలు కుడిచేతిలో తీసుకుని క్రింది మంత్రాలు చదువుతూ ఆవాహన చేయాలి.

ఓంసూర్య-చంద్ర-మంగల-బుధ-బృహస్పతి-శుక్ర-శనిశ్చ-రాహు-కేతు-నవగ్రహేభ్యో నమః। ఓం నవగ్రహా ఇహాగచ్ఛ, ఇహతిష్ఠ మమపూజాం గృహాణ్।

**తర్వాత క్రింది మంత్రాలు చదువుతూ తొమ్మిది గ్రహాలకు పాద్యాది ఉపచారాలు చేయాలి.**

ఓం సూర్యాది-నవగ్రహేభ్యో నమః పాదయోః పాద్యం సమర్పయామి।
ఓం సూర్యాది-నవగ్రహేభ్యో నమః శిరసిః అర్ఘ్యం సమర్పయామి।
ఓం సూర్యాది-నవగ్రహేభ్యో నమః గంధాక్షతం సమర్పయామి।
ఓం సూర్యాది-నవగ్రహేభ్యో నమః పుష్పం సమర్పయామి।
ఓం సూర్యాది-నవగ్రహేభ్యో నమః ధూపం సమర్పయామి।
ఓం సూర్యాది-నవగ్రహేభ్యో నమః దీపం దర్శయామి।
ఓం సూర్యాది-నవగ్రహేభ్యో నమః నైవేద్యం సమర్పయామి।
ఓం సూర్యాది-నవగ్రహేభ్యో నమః ఆచమనీయం సమర్పయామి।
ఓం సూర్యాది-నవగ్రహేభ్యో నమః తాంబూలం సమర్పయామి।
ఓం సూర్యాది-నవగ్రహేభ్యో నమః దక్షిణాం సమర్పయామి।

తర్వాత చేతులు జోడించి అన్ని గ్రహాలను క్రింది మంత్రముతో ప్రార్థించాలి.

బ్రహ్మా మురారిస్త్రిపురాంతకారి,
భానుః శషీ భూమి-సుతోబుధశ్చ,
గురుశ్చ శుక్రః శని-రాహు-కేతవః,
సర్వే గ్రహాః శాంతి-కరా భవంతు॥

## శోడష మాతృకా పూజ

కలశము ముందు ఒక పాత్రలో మాతృకలు పెట్టి కుడి చేతిలో గంధాక్షత పుష్పాలు తీసుకుని క్రింది మంత్రము చదువుతూ ఆహ్వానించాలి.

ఓం గౌరీ-పద్మా-శచీ-మేధా-సావిత్రీ విజయా జయా-దేవసేనా-స్వధా స్వాహా-మాతాలోకమాత-ధృతిః-పుష్టి-తుష్టి-కులదేవతా, షోడషమాతృకాభ్యో నమః। ఓం షోడష మాతృకాభ్యో నమ। ఓం శోడష మాతృకాః ఇహగచ్ఛ ఇహతిష్ఠ,మమ పూజాం గృహాణ్।

తర్వాత వరుస క్రమములో పాద్యాది ఉపచారాలతో పూజ చేయాలి.

ఓం గౌర్యాది-శోడష-మాతృకాభ్యో నమః పాదయోః పాద్యం సమర్పయామి।

ఓం గౌర్యాది-శోడష-మాతృకాభ్యో నమః శిరసి అర్ఘ్యం సమర్పయామి।

ఓం గౌర్యాది-శోడష-మాతృకాభ్యో నమః గంధాక్షతం సమర్పయామి।

ఓం గౌర్యాది-శోడష-మాతృకాభ్యో నమః పుష్పం సమర్పయామి।

ఓం గౌర్యాది-శోడష-మాతృకాభ్యో నమః ధూపం ఆఘ్రాపయామి।

ఓం గౌర్యాది-శోడష-మాతృకాభ్యో నమః దీపం దర్శయామి।

ఓం గౌర్యాది-శోడష-మాతృకాభ్యో నమః నైవేద్యం సమర్పయామి।

ఓం గౌర్యాది-శోడష-మాతృకాభ్యో నమః ఆచమనీయం సమర్పయామి।

ఓం గౌర్యాది-శోడష-మాతృకాభ్యో నమః తాంబూలం సమర్పయామి।

ఓం గౌర్యాది-శోడష-మాతృకాభ్యో నమః దక్షిణాం సమర్పయామి।

తర్వాత చేతులు జోడించి శోడష మాతృకలను ప్రార్థించాలి.

తే సమ్మతా జన-పదేశు ధనాని తేషాం
తేషాం యశాంసి న చ సీదతి ధర్మ-వర్గః।
ధన్యాస్త ఏవం నిభృతాత్మాజ-భృత్య-ద్వారా,
యేషాం సదాభ్యుదయదా భవతి ప్రసన్నా॥



## శ్రీ గురు ధ్యానం

ద్విదల కమలమధ్యే బద్ధసంవిత్ సముద్రం,
ధృతశివమయగాత్రం సాదకానుగ్రహార్థమ్।
శృతిశిరసివిభాతం బోదమార్తాండమూర్తి,
శమతీతి మరశోకం శ్రీ గురు భావయామి ॥

హృదంభుజే కర్ణికా మధ్య సంస్తా సింహాసే సంస్థిత దివ్యమూర్తిమ్ ।
ధ్యాయేద్గురు చంద్రశిలా ప్రకాశం,
చిత్పుస్తకాభీష్ట వరం దదానమ్॥

శ్రీ గురుపాదుకాభ్యో నమః ధ్యానం సమర్పయామి। ఓం స్వరూపనిరూపణ హేతవే శ్రీ గురవే నమః, ఓం స్వచ్ఛప్రకాశవిమర్శ హేతవే శ్రీ పరమ గురవే నమః, ఓం స్వాత్మారామ పంజరవిలీనతేజసే శ్రీ పరమేష్ఠి గురవే నమః, ఆవాహయామి, పూజయామి॥

గురువుగారికి గంధములు, అక్షతలు, చందనం మొ॥వి సమర్పించి, రెండు చేతులు జోడించి, ప్రార్థన చేయాలి.

అఖండ మండలాకారం వ్యాప్తం యేన చరాచరమ్,
తత్పదం దర్శితం యేన తస్మై శ్రీ గురవేనమః॥
అజ్ఞాన తిమిరాంధస్య జ్ఞానాంజన శలాకయం,
చక్షురున్మీలితం యేన తస్మై శ్రీ గురవేనమః॥
గురుబ్రహ్మా గురుర్విష్ణు గురుర్దేవో మహేశ్వరః,
గురుః సాక్షాత్పరబ్రహ్మ తస్మై శ్రీ గురవే నమః ॥

## శ్రీ లక్ష్మీదేవి విగ్రహ పూజ

గురు పూజనం తర్వాత సాధకుడు మహాలక్ష్మి పూజ ప్రారంభించాలి. మొట్టమొదటగా రెండు చేతులు జోడించి, ధ్యానం చేయాలి. దానికి ముందు అగరుబత్తి వెలిగించాలి. నూనె మరియు నేతి దీపం వెలిగించి, శుద్ధమైన మనస్సుతో పూర్ణ నిష్ఠతో భగవతి మహాలక్ష్మిని ఆవాహన చేయాలి.

**ధ్యానము :-**

యా సా పద్మాసనస్థా విపుల-కటి-తటీ పద్మ-పత్రాయతాక్షీ
గంభీరార్తవ-నాభిః స్తన-భర-నమితా శుభ్ర-వస్త్రోత్తరీయా।
యా లక్ష్మిర్దివ్య-రూపైర్మణి-గణ-ఖచితైః స్వాపితా హేమకుంభైః
సా నిత్యం పద్మహస్తా మమ వసతు గృహే సర్వ మాంగళ్య యుక్తమ్॥

**ఆవాహనము :-** ఆవాహన ముద్ర చూపించి ఆహ్వానించాలి.

ఆగచ్ఛ దేవ-దేవేశి, తేజోమయి మహాలక్ష్మి।
క్రియమాణాం మయా పూజాం గృహాణ్ సుర-వందితే॥
లక్ష్మి దేవీం ఆవాహయామి.

**పుష్పాంజలి :-** క్రింది మంత్రము చదువుతూ అమ్మవారికి పుష్పాలు సమర్పించాలి.

నానా-రత్న-సమాయుక్తం కార్త-స్వర-విభూషితమ్।
ఆసనం-దేవ-దేవేశి ప్రీత్యర్థం ప్రతి గృహ్యతామ్॥
శ్రీ లక్ష్మీ దేవ్యై ఆసనార్థే పంచ-పుష్పాణి సమర్పయామి.

**స్వాగతమ్ :-** "శ్రీ లక్ష్మి దేవీ స్వాగతమ్" అని చెబుతూ స్వాగతించాలి.

**పాద్యం :-** క్రింది మంత్రము చదువుతూ పాద్యం సమర్పించాలి.

పాద్యం గృహాణ్ దేవేశి, సర్వ-క్షేమ-సమర్థే, భోః
భక్తయా సమర్పితం దేవి మహాలక్ష్మి నమోస్తుతే॥



**అర్ఘ్యం :-** క్రింది మంత్రము చదువుతూ అర్ఘ్యం సమర్పించాలి.

నమస్తే దేవ-దేవేశి నమస్తే కమలధారిణి।
నమస్తే శ్రీ మహాలక్ష్మీ ధనదా దేవి అర్ఘ్యం గృహాణ్॥

**గంధం సమర్పణ :-**

శ్రీ ఖండం-చందనం దివ్యం గంధాఢ్యం సుమనోహరమ్।
విలేపనం మహాలక్ష్మీ చందనం ప్రతిగృహ్యతామ్।
శ్రీ లక్ష్మీదేవ్యై చందనం సమర్పయామి.

**పుష్ప సమర్పణ :-**

యథా-ప్రాప్త-ఋతు-పుష్పైః బిల్వ-తులసీ-దలైశ్చ।
పూజయామి మహాలక్ష్మీ। ప్రసీద మే సురేశ్వరీ॥
శ్రీ లక్ష్మీదేవ్యై పుష్పం పూజయామి.

**అంగపూజ :-** క్రింది మంత్రములు ఉచ్ఛరిస్తూ భగవతి లక్ష్మీదేవి అంగపూజ చేయాలి. కుడి చేతిలో అక్షింతలు, పుష్పాలు మరియు చందనము తీసుకుని ప్రతి మంత్రము చదువుతూ లక్ష్మి అమ్మవారి విగ్రహము ముందు వేయాలి.

ఓం చపలాయై నమః పాదౌ పూజయామి।
ఓం చంచలాయై నమః జానునీ పూజయామి।
ఓం కమలాయై నమః కటిం పూజయామి।
ఓం కాత్యాయిన్యై నమః నాభిం పూజయామి।
ఓం జగన్మాత్రే నమః జఠరం పూజయామి।
ఓం విశ్వవల్లభాయై నమః వక్షస్థలం పూజయామి।
ఓం కమలవాసిన్యై నమః హస్తౌ పూజయామి।
ఓం కమల పత్రాక్షై నమః నేత్రత్రయం పూజయామి।
ఓం శ్రియై నమః శిరః పూజయామి।

## అష్ట-సిద్ధి పూజ

భగవతీ లక్ష్మి అమ్మవారి వద్ద అష్టసిద్ధుల పూజ చేయాలి.

ఓం అణిమ్నే నమః। ఓం మహిమ్నే నమః। ఓం గరిమ్నే నమః। ఓం లఘిమ్నే నమః। ఓం ప్రాప్త్యై నమః। ఓం ప్రాకామ్యై నమః। ఓం ఈశితాయై నమః। ఓం వశితాయై నమః।

## అష్ట-లక్ష్మి పూజ

అక్షింతలు, చందనము పుష్పాలతో చేయాలి.

1. ఓం ఆద్య లక్ష్మై నమః। 2. ఓం విద్యా లక్ష్మై నమః। 3. ఓం సౌభాగ్య లక్ష్మై నమః। 4.ఓం అమృత లక్ష్మై నమః। 5. ఓం కమలాక్ష్యై నమః। 6. ఓం సత్య లక్ష్మై నమః। 7. ఓం భోగ లక్ష్మై నమః। 8. ఓం యోగ లక్ష్మై నమః।

**ధూప సమర్పణ :-**

వనస్పతి-రసోద్భూతో, గంధాఢ్యః సుమనోహరః।
ఆఘ్రేయః సర్వ-దేవానాం ధూపోయం ప్రతి గృహ్యతామ్॥
శ్రీ లక్ష్మీ దేవ్యై ధూపం సమర్పయామి.

**దీప సమర్పణ :-**

సాజ్యం వర్తి సంయుక్తం చ, వహ్నినా యోజితం మయా,
దీపం గృహాణ్ దేవేశి, త్రైలోక్య తిమిరాపహమ్।
భక్తయా దీపం ప్రయచ్ఛయామి శ్రీలక్ష్మీ పరాత్పరాయై।
త్రాహి మాం నిరయాద్ ఘోరాద్, దీపోయం ప్రతి గృహ్యతామ్॥
శ్రీ లక్ష్మీ దేవ్యై దీపం దర్శయామి.

**నైవేద్యం సమర్పణ :-**

శర్కరా ఖండ-ఖాద్యాని దధి-క్షీర ఘృతాని చ,
ఆహారో భక్ష-భోజ్యం చ నైవేద్యం ప్రతి గృహ్యతామ్।
యథాం శతః శ్రీ లక్ష్మీ దేవ్యై నైవేద్యం సమర్పయామి.
ఓం ప్రాణాయ స్వాహా। ఓం అపానాయ స్వాహా। ఓం వ్యానాయ స్వాహా,
ఓం ఉదానాయ స్వాహా। ఓం సమానాయ స్వాహా।

**ఆచమన సమర్పణ :-**

తతః పానీయం సమర్పయామి - ఇతి ఉత్తరాపోషణం.
హస్త ప్రక్షాళనం సమర్పయామి - ముఖ ప్రక్షాళనం.
కరోద్వర్తనార్థే - చందనం సమర్పయామి.



**తాంబూల సమర్పణ :-** పూగీ-ఫలం మహాదివ్యం నాగవల్లీ దళైర్యుతమ్।
కర్పూరైలా సమాయుక్తం తాంబూలం ప్రతి గృహ్యతామ్॥
శ్రీ లక్ష్మీ దేవ్యై ముఖ వాసార్థం పూగీ-ఫల యుక్తం తాంబూలం సమర్పయామి.

**దక్షిణ సమర్పణ :-** హిరణ్య గర్భ- గర్భస్థం హేమ-బీజం విభావసోః।
అనంత పుణ్య-ఫలదమతః శాంతిం ప్రయచ్ఛమే॥
శ్రీ లక్ష్మీ దేవ్యై సువర్ణ పుష్ప-దక్షిణం సమర్పయామి.

## మహాలక్ష్మి హారతి

ఓం జయలక్ష్మీ మాతా మైయా జయ లక్ష్మీ మాతా,
తుమ్‌కో నిశిదిన్ సేవత హర విష్ణు ధాతా । ఓం జయ లక్ష్మీ... ॥1॥

ఉమా, రమా, బ్రహ్మాణీ తుమ్ హీ జగ మాతా,
సూర్య చంద్రమా ధ్యావత్ నారద ఋషి గాతా । ఓం జయ లక్ష్మీ ... ॥2॥

దుర్గా రూప నిరంజని సుఖ సంపతి దాతా,
కర్మ ప్రభావ ప్రకాశిని భవ నిధి కీ త్రాతా । ఓం జయ లక్ష్మీ ... ॥3॥

తుమ్ పాతాల నివాసిని తుమ్ హీ శుభ దాతా,
కర్మ ప్రభావ ప్రకాశిని భవ నిధి కీ త్రాతా। ఓం జయ లక్ష్మీ ... ॥4॥

జిస్ ఘర్ మే తుమ్ రహతీ తహం సబ్ సద్గుణ్ ఆతా,
సబ్ సంభవ హెూ జాతా మన్ నహి ఘబ్‌రాతా । ఓం జయ లక్ష్మీ ... ॥5॥

శుభ గుణ మందిర సుందర క్షీరో దధి జాతా,
రత్న చతుర్దశ తుమ్ బిన్ కోఈ నహీం పాతా । ఓం జయ లక్ష్మీ... ॥6॥

మహాలక్ష్మీ జీ కీ ఆరతీ జో కోఈ నర గాతా,
ఉర్ ఆనంద్ సమాతా పాప ఉతర్ జాతా । ఓం జయ లక్ష్మీ ... ॥7॥

**జల హారతి :-** ఓం ద్యౌ: శాంతిరంతరిక్ష (గూం) శాంతి: పృథ్వి శాంతిరాప: శాంతి రోషధయ: శాంతి: వనస్పతయ: శాంతి ర్విశ్వేదేవా: శాంతి: బ్రహ్మ శాంతి: సర్వ (గూం) శాంతి: శాంతిరేవ శాంతి: సా మా శాంతి రేధి।

**ప్రదక్షిణ :-**

యాని కాని చ పాపాని, జన్మాంతర కృతాని చ।
తాని తాని వినశ్యంతి, ప్రదక్షిణ పదే పదే॥
అన్యథా శరణం నాస్తి, త్వమేవ శరణం దేవి।
తస్మాత్ కారుణ్య భావేన, క్షమస్వ పరమేశ్వరి॥
శ్రీ లక్ష్మీ-దేవ్యై ప్రదక్షినం సమర్పయామి.

**వందనా సహిత పుష్పాంజలి :-**

కర-కృతం వా కాయజం కర్మజం వా
శ్రవణ-నయనజం వా మానసం వాపరాధమ్।
విదితమవిదితం వా, సర్వమేతత్ క్షమస్వ
జయ జయ కరుణాబ్దే శ్రీ మహాలక్ష్మీ త్రాహి॥
శ్రీ లక్ష్మీ దేవ్యై మంత్ర పుష్పాంజలిం సమర్పయామి.

**సాష్టాంగ ప్రణామము :-** క్రింది మంత్రము చదువుతూ సాష్టాంగ ప్రణామము చేయాలి.

ఓం భవాని। త్వం మహాలక్ష్మిః సర్వ-కామ-ప్రదాయినీ।
ప్రసన్నా సుంతుష్టా భవదేవి। నమోస్తుతే॥
అనేన పూజనేన శ్రీ లక్ష్మీదేవీ ప్రీయతామ్ నమో నమః॥

**క్షమా ప్రార్థన :-**

ఆవాహనం నా జానామి న జానామి విసర్జనమ్।
పూజాకర్మ న జానామి క్షమస్వ పరమేశ్వరి॥
మంత్రహీనం క్రియాహీనం భక్తి-హీనం సురేశ్వరిః।
మయా యత్ పూజితం దేవీ పరిపూర్ణం తదస్తు మే॥

అనేన యథా-మిలితోపచార-ద్రవ్యైః కృత-పూజనేన శ్రీ లక్ష్మీదేవీ ప్రియతామ్



## కలము-పుస్తకము పై మహాకాళీ పూజ

కలము-పుస్తకమును పూజా స్థానములో ఉంచి ఉంగరము తొడుగు వేలితో (చిటికెన వేలు ప్రక్క వేలు) ఎర్ర చందనముతో స్వాస్థికము వ్రాయాలి. అక్కడే భగవతీ శ్రీ కాళీ మాత పూజ చేయాలి.

**ధ్యానము :-**

సద్యశ్ఛిన్నః శిరః కృపాణమభయం హస్తైర్వరం భిబ్రతీతం।
ఘోరాస్యాం శిరసాం స్రజం సురుచిరామున్ముక్త కేశావలీమ్॥
సుక్కాసృక్-ప్రవహాం శ్మశాన-నిలయాం శృత్యోః శవాలంకృతిం।
శ్యామాంగీకృత-మేఖలాం శవ-కరైర్దేవీం భజే కాళికామ్॥

**ఆవాహనము :-** ఆహ్వాన ముద్ర చూపించి క్రింది మంత్రము చదువుతూ అమ్మవారిని ఆహ్వానించాలి.

ఓం దేవేశీ। భక్త-సులభే। పరివార-సమన్వితే।
యావత్ త్వాం పూజ ఇశ్యామి తావత్ త్వం సుస్థిరా భవ॥
దుష్పారే ఘోర-సంసార-సాగరే పతితం సదా।
త్రాయస్వ వరదే, దేవి। నమస్తే చిత్-పరాత్మికే।
యే దేవా, యాశ్వ దేవశ్వ, చలితాయాం చలంతి హి।
ఆవాహయామి తాన్ సర్వాన్ కాళికే పరమేశ్వరీ॥
ప్రాణాన్ రక్ష, యశోరక్ష, రక్షదారాన్, సుతాన్ ధనమ్।
సర్వరక్షా-కరీ యస్మాత్ త్వం హి దేవి, జగన్మయే॥
ప్రవిశ్య తిష్ఠ యజ్ఞేస్మిన్ యావత్ పూజాం కరోమ్యహమ్।
సర్వానంద-కరే, దేవి। సర్వ సిద్ధిం ప్రయచ్ఛ మే॥
తిష్ఠాత్ర కాళికే, మాతః। సర్వ-కళ్యాణ హేతవే।
పూజా గ్రహాణ్ సుముఖి। నమస్తే .......॥

**పుష్పాంజలి యుక్త పూజ :-** పుష్పాలు తీసుకుని క్రింది మంత్రము చదువుతూ అమ్మవారి ముందు వేయాలి.

నానా రత్న సమాయుక్తం కార్త-స్వర విభూషితమ్।
ఆసనం దేవ-దేవేశి। ప్రీత్యర్థం ప్రతి గృహ్యతామ్॥
శ్రీ మహాకాళీ దేవ్యై ఆసనార్థే పంచ పుష్పాణి సమర్పయామి.

కొన్ని అక్షింతలు, పుష్పాలు, గంధం తీసుకుని పెన్ను, పుస్తకముపై వేస్తూ క్రింది మంత్రము చదవాలి.

ఓం మహాకాళ్యై నమః। అనేన పూజనేన శ్రీకాళీ దేవీ ప్రీయతామ్ నమో నమః।

## కలము-పుస్తకము పై సరస్వతీ పూజ

కాళీ అమ్మవారి పూజ తర్వాత సరస్వతీ అమ్మవారి పూజ చేయాలి.

**ధ్యానము :-**

యా కుందేందు-తుషార-హార-ధవళా, యా శుభ్ర వస్త్ర వృతా।
యా వీణా-వర-దండ-మండిత-కరా, యా శ్వేత పద్మాసనా॥
యా బ్రహ్మాచ్యుత-శంకర-ప్రభృతిర్దేవైః సదా వందితా।
సా మాం పాతు సరస్వతీ భగవతీ నిఃశ్శేష జాడ్యాపహా॥

**ఆవాహనము :-**

ఆగచ్ఛ దేవ-దేవేశి। తేజోమయి సరస్వతి।
క్రియమాణాం మయా పూజాం గృహాణ్ సురవందితే॥

**పుష్పాంజలి పూర్వక పూజ :-** ఆసనము గురించి 5 పుష్పాలు సమర్పిస్తూ క్రింది మంత్రము చదవాలి.

నానా రత్న- సమాయుక్తం, కార్త-స్వర-విభూషితమ్।
ఆసనం దేవ-దేవేశి। ప్రీత్యర్థం ప్రతి గృహ్యతామ్॥
శ్రీ సరస్వతీ-దేవ్యై ఆసనార్థే పంచ-పుష్పాణి సమర్పయామి.

ఓం శ్రీ సరస్వత్యై నమః। అనేన పూజనేన శ్రీ సరస్వతీ దేవీ ప్రీయతామ్ నమో నమః



## దబ్బులపెట్టె (గల్లాపెట్టె) పై శ్రీ కుబేర పూజ

సింధూరముతో గల్లా పెట్టెపై స్వాస్తిక చిహ్నము వేసి దానిపై మౌళి కట్టి శ్రీ కుబేర పూజ చేయాలి.

**ధ్యానము :-**

మనుజ-బాహ్య-విమాన-స్థితమ్।
గరుడ-రత్న-నిభం నిధి-నాయకమ్॥
శివ-సఖం ముకుటాది - విభూషితమ్।
వర-గదే దధతం భజే తుందిలమ్॥

**ఆవాహనము :-** ఆహ్వాన ముద్ర చూపిస్తూ క్రింది మంత్రము ద్వారా ఆహ్వానించాలి.

ఆవాహయామి దేవ। త్వామిహాయాహి కృపాం కురు।
కోశం వర్దయ నిత్యాం త్వం పరి రక్ష సురేశ్వర॥
శ్రీ కుబేర దేవం ఆవాహయామి.

**పుష్పాంజలి పూర్వక పూజ :-** శ్రీ కుబేరునికి 5 పుష్పాలు తీసుకుని ఆసనము లాగా సమర్పిస్తూ క్రింది మంత్రము పఠించాలి.

నానా-రత్న-సమాయుక్తం కార్త-స్వర-విభూషితమ్।
ఆసనం-దేవ-దేవేశ। ప్రీత్యర్థం ప్రతి గృహ్యతామ్॥
శ్రీ కుబేర దేవాయ ఆసనార్థే పంచ పుష్పాణి సమర్పయామి.

## తులా, మసీ పూజ

సింధూరముతో తరాజు వాటిపై స్వాస్తికము వేయాలి. దానిపై మౌళి కట్టి తులాధిష్ఠాత్రి దేవత ధ్యానము చేయాలి.

నమస్తే సర్వదేవానాం శక్తి తత్వే సత్యమాశ్రితా
సాక్షిభూతా జగద్ధాత్రి నిర్మితా విశ్వయోనినా
ఓం తులాధిష్ఠాత్రు దేవతాయై నమ:॥

ఈ మంత్రముతో గంధాక్షత పుష్పాల వంటి ఉపచారాలతో పూజ చేసి నమస్కరించాలి.

## దీప మాలికా పూజ

పై పూజలు అన్ని ఐన తర్వాత పరివారిక పరంపర అనుసారము పితల మరియు కులదేవత, గ్రామ, నగర దేవతల మధ్యన ఆవాల నూనెతో ఒక పెద్ద దీపము దానికి

నాలుగు వైపులా 11,21,51, లేదా ఇంకా ఎక్కువ దీపాలు ఒక పెద్ద పళ్ళెములో పెట్టి క్రింది ధ్యానము చేయాలి.

భో దీప। బ్రహ్మ స్వరూపం హ్యంధకార-వినాశకః।

గృహాణ్ మయాకృతాం పుజాం ఓజస్తేజః ప్రవర్ధయ॥

ఓం దీప వృక్షాయ నమః.

క్రింది మంత్రము చదువుతూ దీపములకు నమస్కరించాలి.

శుభం కరోతు కళ్యాణమారోగ్యం సుఖ సంపదమ్।

మన-బుద్ధి-ప్రకాశం చ దీపం - జ్యోతిర్నమోస్తుతే॥

శుభం భవతు కళ్యాణమారోగ్యం పుష్టిం వర్ధనమ్।

దీపావలిర్మయ దత్తా గృహాణ త్వం సురేశ్వరి।

అనేన దీప దానేన జ్ఞాన-దృష్టి ప్రదాభవ॥

**విసర్జనము :-** పూజ చేసినవారు కుడి చేతిలోఅక్షింతలు, పూలు తీసుకుని క్రింది మంత్రము చదివి విసర్జించాలి.

యాంతు దేవ గణాః సర్వే పాజామాదాయ మామకీమ్।

ఇష్ట-కామ సమృద్ధయర్థం పునరాగమనాయ చ॥

రాత్రి మొత్తం దీపాలు వెలిగేలా చూసుకోవాలి. రాత్రి శ్రీ సూక్తము, లక్ష్మీ సూక్తము చదవగలిగితే చాలా శ్రేష్ఠము.